విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, ఆదివారం 15, జనవరి 2023

విశాలాంధ్ర క్యాలెండర్ విడుదల

విశాలాంధ్ర-కూడేరు : మండల కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో శనివారం ఉరవకొండ

కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి పొడపాటి రామానాయుడు ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు, సిపిఐ రైతు సంఘం నాయకులు విశాలాంధ్ర క్యాలెండర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా పాల్గొన్న కాంగ్రెస్ సీనియర్ నాయకులు పొడపాటి మాట్లాడుతూ విశాలాంధ్ర పత్రిక రోజుకు అభివృద్ధి చెందుతూ ముందుకు వెళుతుందన్నారు. బడుగు బలహీన వర్గాల పేద ప్రజల పక్షాన నిలుస్తూ వారి సమస్యల పరిష్కారం కోసం నిరంతరము పోరాడుతోందన్నారు. దాదాపు 80 సంవత్సరాలుగా పేదల పక్షాన పోరాడుతూ నిరంతరం వారి కొరకు కృషి చేస్తుందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజా సమస్యలను తెలుసుకుంటూ పరిష్కారం కోసం విశాలాంధ్ర కృషి చేస్తుందన్నారు. కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్ల ఆంజనేయులు, కూడేరు మండల కన్వీనర్ నారాయణస్వామి యాదవ్, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గోపాల్, తాలూకా సహాయ కార్యదర్శి మనోహర్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు టి రమణ, మండల నాయకులు కాసింపీరా, వెంకటేష్, ధనరాజ్, తదితరులు పాల్గొన్నారు.

విడపనకల్లు : విశాలాంధ్ర నూతన సంవత్సర క్యాలెండర్ ను కొనకొండ్ల గ్రామం నందు అనంతపురం జిల్లా ఎమ్మెల్సీ వై. శివరామిరెడ్డి, పాల్తూరు గ్రామ వైకాపా నాయకులు శనివారం విశాలాంధ్ర క్యాలెండర్లను విడుదల చేశారు.ఎమ్మెల్సీ వై. శివరామిరెడ్డి మాట్లాడుతూ విశాలాంధ్ర దినపత్రిక కార్మిక, కర్షకుల, బడుగు, బలహీన వర్గాల, పేద ప్రజల పక్షాన నిలుస్తూ వారి సమస్యల పరిష్కారం కోసం నిరంతరము పోరాడుతోందన్నారు. విశాలాంధ్ర దినపత్రిక 80సంవత్సరాలుగా పేదల పక్షాన పోరాడుతూ నిరంతరం వారి కొరకు కృషి చేస్తుందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజా సమస్యలను తెలుసుకుంటూ పరిష్కారం కోసం విశాలాంధ్ర కృషి చేస్తుందన్నారు.తిప్పారెడ్డి, ఆకుకూర నాగరాజు, డోనేకల్లు రాంబాబు, మాలింగ, పాల్తూరు ఉప సర్పంచ్ సుంకన్న, డీలర్ రామకృష్ణ, మాజీ ఎంపిటిసి ఓబు లేసు, శ్రీనివాసులు, షబ్బీర్,వన్నూరు స్వామిపాల్గొన్నారు.

ఏఐటీయూసీ డైరీ ఆవిష్కరణ

విశాలాంధ్ర-అనంతపురం అర్బన్ : సీపీఐ అనుబంధం ఆలిండియా ట్రేడ్ యూనియన్ కౌన్సిల్ అనంతపురం జిల్లా శాఖ 2023 నూతన సంవత్సర డైరీని విడుదల చేసింది. జిల్లా కేంద్రంలోని కామ్రేడ్ నీలం రాజశేఖర రెడ్డి భవన్ లో శనివారం ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి ట్రేడ్ యూనియన్ కౌన్సిల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ గత సంవత్సరం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా కార్మిక సమస్యలపై ఎఐటియుసి ఆధ్వర్యంలో అనేక పోరాటాలు చేశా మని గుర్తు చేశారు.

కార్మికుల సమస్యలు అరకొరగానే పరిష్కారమయ్యాయని అసహనం వ్యక్తం చేశారు.రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన వైసిపి ప్రభుత్వం కార్మిక వర్గానికి తీరని ద్రోహం చేస్తోందని దుయ్యబట్టారు. సీఎం జగన్ తన ఒంటెద్దు పోకడలతో సిపిఎస్ ను రద్దు చేకపోగా ఔట్ సోర్సింగ్ కార్మికులను శాశ్వత ఉద్యోగులుగా గుర్తించలేదని ఎన్నికల వాగ్దానాలు పూర్తిగా మర్చిపోయాడని ఏకరువు పెట్టారు. కార్మిక సమస్యలపై పోరాడేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు ఏఐటీయుసి జిల్లా అధ్యక్షుడు రాజేష్ గౌడ్,ఆటో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజు,హమాలీ యూనియన్ కార్యదర్శి నారాయణ,ఆటో యూనియన్ నగర అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులురమేష్,కృష్ణానాయక్,బైక్‌మెకానిక్‌యూనియన్‌కార్యదర్శిహరికృష్ణ పాల్గొన్నారు.

పంటకు గిట్టుబాటు ధర కల్పించండి

విశాలాంధ్ర-అనంతపురం అర్బన్ : సీపీఐ అనుబంధం ఏపి రైతుసంఘం జిల్లా సమితి ఆధ్వర్యంలో ఆసంఘం నాయకులు శనివారం 2023 రైతన్న డైరితోపాటు రైతు లోకం మ్యాగజైన్‌ను విడుదల చేశారు.జిల్లా కేంద్రంలోని కామ్రేడ్ నీలం రాజశేఖర రెడ్డి భవన్‌లో జరిగిన ఈ కార్యక్రమానికి రైతు సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లికార్జున, ప్రధాన కార్యదర్శి చిన్నప్ప యాదవ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వారు మాట్లాడుతూ జిల్లాలో రైతులకు సరిపడా మేలిరకమైన సబ్సిడీ విత్తనాలు, నాణ్యమైన పురుగు మందులు సరఫరా చెయ్యాలని, పండిన పంటలకు గిట్టుబాటుధర కల్పించాలని డిమాండ్ చేశారు. జిల్లాలో పలు కంపెనీలు నకిలీ విత్తనాలతో రైతులను మోసం చేస్తున్నాయని ఇంత జరుగుతున్నా సంబంధిత అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లా రైతుల పట్ల ప్రజా ప్రతినిధులు, అధికార యంత్రాంగం చిత్తశుద్ధితో వ్యవహరించాలని సూచించారు. ప్రస్తుతం విడుదల చేసిన రైతులోకం పుస్తకంలో పంటలు పెట్టేందుకు మెళకువలు,ఇతర అనేక అంశాలు పొందుపర్చామని స్పష్టం చేశారు. జిల్లా వ్యాప్తంగా రైతుసోదరులందరూ రైతులోకం మ్యాగజైన్‌కు చందాదారులుగా చేరాలని వారు పిలుపునిచ్చారు. శింగనమల నియోజకవర్గం సీపీఐ కార్యదర్శి నారాయణస్వామి,రైతు సంఘం జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి వన్నారెడ్డి, కార్యవర్గ సభ్యులు, బండిరామక్రిష్ణ, చలపతి, నాయకులు మధుయాదవ్ ,రాము, వెంకటరెడ్డి,ఓబులపతి తదితరులు పాల్గొన్నారు.

అనంతలో దక్షిణ కొరియా పిజ్జా బ్రాండ్ గోపిజ్జా

విశాలాంధ్రబ్యూరో-అనంతపురం : అత్యంత ప్రాచుర్యం పొందిన కొరియన్ హెచ్‌క్యు పిజ్జా బ్రాండ్ గోపిజ్జా, తమ మొట్టమొదటి స్టోర్‌ను ఆంధ్రప్రదేశ్‌లోని అనంతపురంలో ప్రారంభించింది. ఈ ఔట్‌లెట్‌ను హైటెక్ సిటీలోని శరత్ సిటీ మాల్, రెండవ అంతస్తులో 11 జనవరి 2023న ప్రారంభించారు. నటి మధుషాలినీ ముఖ్య అతిథిగా హాజరుకావడంతో పాటుగా గోపిజ్జాను ప్రారంభించారు. భారతదేశపు మార్కెట్‌లో వేగంగా విస్తరించాలని ప్రణాళిక చేసిన గోపిజ్జా, హైదరాబాద్‌లోనూ ఈ ఔట్‌లెట్ ప్రారంభించడం ద్వారా తమ తొలిఅడుగు వేసింది. దీనితో పాటుగా ఆంధ్రప్రదేశ్‌లోని అనంతపూర్ జిల్లా రేగటిపల్లిలో కూడా ఓ ఔట్‌లెట్ ప్రారంభించింది. గోపిజ్జా తమ ప్రస్తుత 20 విజయవంతమైన స్టోర్స్ నుంచి వృద్ధి చెందాలనుకుంటుంది. ఈ క్రమంలోనే 2023 సంవత్సరాంతానికి భారతదేశ వ్యాప్తంగా 100 నిర్వహణలోని ఔట్‌లెట్‌లను ప్రారంభించాలని లక్ష్యంగా పెట్టుకుంది.

నూతన రథ నిర్మాణానికి విరాళం

విశాలాంధ్ర - ఉరవకొండ : జిల్లాలో ప్రసిద్ధి పుణ్యక్షేత్రం పెన్న హోబిలం లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయం నూతన రథ నిర్మాణానికి ఇప్పటివరకు భక్తుల నుంచి రూ.77,93,540లక్షల రూపాయలు భక్తుల నుంచి విరాళంగా అందినట్లు ఆలయ ఈవో కే విజయ్‌కుమార్ శనివారం విలేకరులకు తెలిపారు.

జూదం, కోడిపందాలు ఆడితే కఠిన చర్యలు

విశాలాంధ్ర- రాప్తాడు : సంక్రాంతి పండుగ సందర్భంగా గ్రామాల్లో జూదం, కోడిపందేలు ఆడితే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ ఆంజనేయులు హెచ్చరించారు. ఎస్ఐ తన సిబ్బందితో పాటు అయ్యవారిపల్లి, బుక్కచెర్ల, గాండ్లపర్తి, యర్రగుంట, గొందిరెడ్డిపల్లి గ్రామాలలో పర్యటించారు. ప్రజలతో సమావేశమై సంక్రాంతి పండుగ గ్రామాల్లో ఎలాంటి ఘర్షణలు లేకుండా జరుపుకోవాలని సూచించారు. కోడిపందాలు జూదాలాడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని గ్రామ ప్రజలకు హెచ్చరించారు.

పవన్ కళ్యాణ్ పై అనుచిత వ్యాఖ్యలు తగదు

విశాలాంధ్ర- తాడిపత్రి : పట్టణానికి చెందిన వైసీపీ జిల్లా అధ్యక్షుడు పైలా నర్సింహయ్య పవన్ కళ్యాణ్ పై అనుచిత వ్యాఖ్యలు చేయడం ఖండిస్తున్నామని జనసేన పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ కదిరి శ్రీకాంత్ రెడ్డి పేర్కొన్నారు. శనివారము పుట్లూరు రోడ్డు ఆర్ డి టి కాలనీ సమీపంలో ఉన్న జనసేన పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జనసేన పార్టీ నాయకుడు పవన్ కళ్యాణ్ ప్రజల సమస్యలు తెలుసుకుని ముందుకు వెళుతున్నారు. అందులో కౌలు రైతుల సమస్యలను తెలుసుకొని రాష్ట్రవ్యాప్తంగా కలియతిరిగి ఒక్కొక్క కౌలు రైతు కుటుంబానికి తన సొంత నిధులతో ఆర్థిక సహాయం అందించి భరోసా కల్పించారన్నారు. కానీ వైసిపి ప్రభుత్వం బోగస్ కంపెనీలు సృష్టించి కల్తీ మద్యాన్ని సృష్టి చేసి ప్రభుత్వం మద్యం షాపుల ద్వారా కల్తీ మద్యాన్ని విక్రయిస్తున్నారు. ఇది నిజం కాదాలి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. జగనన్న ఇళ్ల పేరుతో ప్రజలకు ఇళ్ల పట్టాలు ఇచ్చారు. కానీ అవి నిర్మాణ దశలోని ఉండిపోయాయి. ఎందుకంటే జగనన్న ఇల్లు పటాలు పంపిణీ చేశారు కానీ వాటిని నిర్మించుకోవడానికి లక్ష 80 వేల రూపాయలు ప్రస్తుత సమయంలో నిర్మాణానికి సరిపోదు అన్నారు. జనసేన పార్టీ అధికారంలో లేకపోయినా ప్రజల బాధలను గుర్తించి పోరాటం చేస్తుందన్నారు.వైసిపి నాయకులు పవన్‌కళ్యాణ్‌పైఅనుచితవ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని తెలిపారు.

బ్రిటిష్ చట్టాన్ని జీవోగా విడుదల చేసిన నియంత సీఎం

విశాలాంధ్ర-అనంతపురం అర్బన్ : 1861లో భారత స్వాతంత్ర పోరాటాన్ని అణచివేయాలనే దుర్మార్గమైన ఆలోచనలతో 30యాక్ట్ అమలు చేసిందని అదే బ్రిటిష్ చట్టాన్ని సీఎం జగన్ జీవో నెంబర్ వన్‌గా విడుదల చేసి అప్రజాస్వామ్యానికి పాల్పడ్డాడని సీపీఐ జిల్లా కార్యదర్శి జాఫర్ విమర్శించారు. ఈ మేరకు శనివారం భోగి పండుగ కావడంతో సీపీఐ నగర సమితి ఆధ్వర్యంలో ఆపార్టీ జిల్లా కార్యాలయం ఎదుట ఏర్పాటు చేసిన భోగి మంటల్లో జీవో నెంబర్ వన్ ప్రతులను తగలబెట్టారు.దీంతో జాఫర్ సహా పలువురు నాయకులను పోలీసులు అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించారు.సొంత పూచీకత్తుపై విడుదల చేశారు. జాఫర్ మాట్లాడుతూ ప్రతిపక్షాలు, కార్మిక,కర్షక,ప్రజా సంఘాల సభలు,సమావేశాలు, ర్యాలీలను అణచి వేసేందుకు కుట్ర పూరితంగా రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో నెం.1ను సవాల్ చేస్తూ సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామక్రిష్ణ హై కోర్టులో పిల్ వేశాడని గుర్తు చేశారు. దీంతో హై కోర్టు చీకటి జీవో ను సస్పెండ్ చేసిందని వెంటనే వైసీపీ ప్రభుత్వం ఆ జీవోను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.ఈ నెల 23 వరకు చీకటి జీవోను సస్పెండ్ చేయడమే కాకుండా 20లోగా కౌంటర్ దాఖలు చేయాలని వైసీపీ ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించడం నియంత పాలనకు గొడ్డలిపెట్టుగా భావిస్తున్నామని, అవినీతి ప్రభుత్వం పై సీపీఐ సాధించిన నైతిక విజయమని జాఫర్ హర్షం వ్యక్తం చేశారు. 1861లో స్వాతంత్ర పోరాటంలో భారతీయుల ఐక్యతను కాలరాచే విధంగా ఈస్ట్‌ఇండియా కంపెనీ బ్రిటీష్ చట్టాన్ని సీఎం జగన్ అప్రజాస్వామికంగా ప్రభుత్వ జీవోగా విడుదల చేయడం పిచ్చి తుగ్లక్ వ్యవహారాన్ని తలపిస్తోందని ఘాటుగా విమర్శించారు.కార్మికులు, రైతులు, ప్రజా సంఘాల ఉద్యమాలను అణచివేసే ఎత్తుగడతో సీఎం జగన్ రాజ్యాంగాన్ని సైతం ఉల్లంఘించాడని ఏకరువు పెట్టారు.రాజకీయ పార్టీల రోడ్ షోలు, ర్యాలీలు, సభలు, సమావేశాలు,ప్రజా సంఘాల సమస్యలపై చేపట్టబోయే నిరసన కార్యక్రమాలను అణచి వేసేందుకు వైసీపీ ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నంబర్ వన్ ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో అన్ని వర్గాల ప్రజలను కూడగట్టి ఉద్యమాలు చేపడుతామని సీపీఐ జాఫర్ హెచ్చరించారు. సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీరాములు, లింగమయ్య, రమణ, రాజేష్ గౌడ్, సంతోష్ కుమార్,నగర సహాయ కార్యదర్శి అల్లిపీర, కార్యవర్గ సభ్యులు ఎల్లుట్ల నారాయణ స్వామి, చాంద్ బాష, గాదిలింగ, బంగారు బాష, వరలక్ష్మీ,జయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర - శింగనమల : ప్రజాస్వామ్య హక్కులను కాలరాసే బ్రిటిష్ కాలం నాటి జీవో నెంబర్ ఒకటి కాఫీని భోగిమంటల్లో తగలబెట్టాలని రాష్ట్ర కమిటీ మేరకు సన్నద్ధమవుతున్న సిపిఐ మండల కార్యదర్శి తరిమెల రామాంజనేయులు, రైతు సంఘం జిల్లా కార్యదర్శి చిన్నప్ప యాదవ్, సిపిఐ నాయకులను శనివారం శింగనమల పోలీసులు అరెస్టు చేసి విడుదలవిడుదల చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తూ ప్రజాస్వామ్య హక్కులను కాలరాసే జీవో నెంబర్ ఒకటిని రద్దు చేసేంతవరకు పోరాడుతామని హెచ్చరించారు. రైతు సంఘం మండల అధ్యక్షులు మధు యా దవ్, చేనేత కార్మిక సంఘం మండలాధ్యక్షుడు నేసే మధు, వ్యవసాయ కార్మిక సంఘం ఓబులపతి,లక్ష్మి,రంగయ్య,ఓబిరెడ్డి, చంద్రశేఖర్, కోనప్ప పాల్గొన్నారు.

విశాలాంధ్ర - గుంతకల్లు : ప్రజాస్వామ్యం ఖూనీ కాకూడదని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ హైకోర్టు ద్వారా జీవో నెంబర్ వన్ ని అడ్డుకోవడం జరుగుతుందని తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం జీవో ఒకటిని ఉపసంహరించుకోవాలని సిపిఐ నియోజవర్గం కార్యదర్శి వీరభద్రస్వామి ప్రభుత్వానికి హెచ్చరించారు. శనివారం పట్టణ సమితి ఆధ్వర్యంలో వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ఎదురుగా బ్రిటిష్ పరిపాలనలో ఉన్నటువంటి జీవో ఒకటి పత్రాలను రద్దు చేయాలని సిపిఐ నాయకులు భోగిమంటల్లో వేసి దగ్ధం చేశారు.ఈ కార్యక్రమాన్ని సిపిఐ పట్టణ కార్యదర్శి గోపీనాథ్ అధ్యక్షతన వహించారు. ముఖ్య అతిథులు సిపిఐ నియోజవర్గం కార్యదర్శి వీరభద్రస్వామి, సిపిఐ నియోజవర్గం సహాయ కార్యదర్శి బి.మహేష్ పాల్గొన్నారు. మండల కార్యదర్శి రాము రాయల్, సిపిఐ పట్టణ సహయ కార్యదర్శి ఎస్ఎండి గౌస్,ఏఐటియుసి జిల్లా సహాయ కార్యదర్శి ఈశ్వరయ్య,జిల్లా సమితి సభ్యులు పీసీ కుల్లాయప్ప, మహిళా సమాఖ్య నియోజికవర్గం రామాంజనమ్మ,మురళి,రైతు సంఘం నాయకులు ఉమ్మర్ భాష,ఎఐవైఎఫ్ నాయకులు నందు,దౌలా,షబ్బీర్ ,ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గ కార్యదర్శి వెంకట్ నాయక్ ,ఆర్గనైజింగ్ కార్యదర్శి వినోద్, ప్రజానాట్యమండలి మండల కార్యదర్శి పుల్లయ్య,ఏఐటియుసి నాయకులు కొండయ్య, ఇందిరమ్మ,టిడిపి నాయకులు రాముడు, సిపిఐ శాఖ సభ్యులు సత్తార్, ట్రక్కు మాభూ,ఆంజనేయులు ,చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-గుమ్మఘట్ట : మండలంలోని గొల్లపల్లి గ్రామంలోసిపిఐ కార్యదర్శి తిప్పేస్వామి ఆధ్వర్యంలో ప్రజా సమస్యలపై ఆందోళనలు అణిచివేసేందుకు జగన్ ప్రభుత్వం వివిధ రూపాల్లో అడ్డుకట్ట వేస్తుందని సీపీఐ నాయకులు శనివారం గొల్లపల్లి గ్రామంలో మాట్లాడుతూ ప్రజాస్వామిక హక్కులను కాలరాసే జీవో నెంబర్ వన్ ని సస్పెండ్ చేస్తూ హైకోర్టు మధ్యంత ఉత్తర్వులు జారీ చేయడంపై హర్ష వ్యక్తం చేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో నిరంజన్ రెడ్డి, ఈశ్వర్ ,అశోక్ రెడ్డి,ప్రశాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-అనంతపురం అర్బన్ : ప్రతిపక్ష, వామపక్ష, కార్మిక కర్షక ప్రజా సంఘాల ఉద్యమాలను అణచివేసేందుకే రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి జీవో నెంబర్ వన్‌ను విడుదల చేశాడని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి మల్లికార్జున వైసీపీ ప్రభుత్వం పై మండిపడ్డారు. ఆపార్టీ రాష్ట్ర సమితి పిలుపు మేరకు శనివారం అనంత పురం రూరల్ మండల పరిధి లోని కందుకూరు గ్రామంలో రాప్తాడు నియోజకవర్గ కార్య దర్శి రామక్రిష్ణతో పాటు పలు వురు నాయకులతో కలసి జీవో నెంబర్ వన్ ప్రతులను భోగి మంటల్లో వేసి దగ్ధం చేశారు. మల్లికార్జున మాట్లాడుతూ 1861లో బ్రిటిష్ సామ్రాజ్య వాద శక్తులు భారత స్వాతంత్ర్య పోరాటాన్ని అణచి వేసేం దుకు 30 యాక్ట్ చట్టాన్ని అమలు చేశారని గుర్తు చేశారు. రాప్తాడు నియోజకవర్గ సహాయ కార్యదర్శి నాగరాజు,మండల కార్య దర్శి రవీంద్ర,సహాయ కార్యదర్శి చలపతి, శాఖా కార్యదర్శి నల్లప్ప, సహాయ కార్యదర్శి రాము,ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఉమా మహేశ్వర్,శాఖ సభ్యులు బ్రహ్మయ్య, రామాంజనేయులు, నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.



విశాలాంధ్రబ్యూరో - అనంతపురం : సీపీఐ రాష్ట్ర సమితి పిలుపు మేరకు రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన అప్రజాసామ్యమైన జీవో నెంబర్1 రద్దు చేయాలని భోగి పండుగ సందర్భంగా భోగిమంటల్లో జీవో కాపీలను దగ్ధం చేస్తున్న సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి పి.నారాయణస్వామి గారు నియోజక వర్గ కార్యదర్శి టి నారాయణస్వామి గారు జిల్లా అధ్యక్షులు ఆనంద్ కుమార్ సింగనమల నియోజకవర్గ నాయకులు పాల్గొన్నారు.

నిరంతరం పేద ప్రజల సమస్యలపై విశాలాంధ్ర కీలక పాత్ర పోషించింది

విశాలాంధ్ర-గుంతకల్లు : నిరంతరం పేద ప్రజల సమస్యల కోసం విశాలాంధ్ర దినపత్రిక కీలక పాత్ర పోషించిందని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి వీరభద్రస్వామి పేర్కొన్నారు శనివారం పట్టణంలోని సిపిఐ కార్యాలయంలో విశాలాంధ్ర రిపోర్టర్ బి.వెంకటరాముడు ఆధ్వర్యంలో ముఖ్య అతిథులు గుంతకల్లు సిపిఐ నియోజకవర్గం కార్యదర్శి వీరభద్రస్వామి, సిపిఐ నియోజక వర్గం సహాయ కార్యదర్శి బి. మహేష్, సిపిఐ పట్టణ కార్యదర్శి గోపీనాథ్ చేతుల మీదుగా విశాలాంధ్ర 2023 క్యాలెండర్ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వీరభద్రస్వామి మాట్లాడుతూ నిరంతరం ప్రజా చైతన్యం కోసం ప్రచురిస్తూ ప్రజల సమస్యలపై ఎప్పటికప్పుడు వెలికితీస్తూ ప్రభుత్వ వైఫల్యాన్ని ప్రజలకు తెలియజేసే విధంగా విశాలాంధ్ర దినపత్రిక కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు.విశాలాంధ్ర తెలుగు నేలపై తొలి దినపత్రికగా తన ప్రస్థానం ప్రారంభించిందని ఈ పత్రిక ఆరంభానికి చారిత్రక నేపథ్యం స్వదేశీ సంస్థానాల పాలనలో, బ్రిటిషు వారి పాలనలో చెల్లాచెదరైన తెలుగు వారందరూ భౌగోళికంగా, పరిపాలనా పరంగా ఒక్కటి కావాలన్న ఆకాంక్ష బలంగా ఉన్న రోజులవి అని అన్నారు.రాష్ట్ర కమ్యూనిస్టు పార్టీ విశాలాంధ్రలో ప్రజారాజ్యం పిలువునిచ్చిందని, భాషా ప్రయుక్త రాష్ట్రోద్యమం సంకల్పానికి బలం చేకూర్చటమే ఈ పత్రిక చారిత్రక లక్ష్యం అని తెలిపారు. 1969లో ప్రత్యేక తెలంగాణ ఉద్యమం,1972లో జై ఆంధ్ర ఉద్యమాలకు వ్యతిరేకంగా కీలకపాత్ర పోషించిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి రాము రాయల్,పట్టణ సహాయ కార్యదర్శి ఎస్ ఎం డి గౌస్,ఏఐటియుసీ జిల్లా సహాయ కార్యదర్శి ఈశ్వరయ్య, జిల్లా సమితి సభ్యులు పీసీ కుల్లాయప్ప,మహిళా సమాఖ్యా నియోజికవర్గం కార్యదర్శి రామాంజనమ్మ,మురళి,రైతు సంఘం నాయకులు ఉమ్మర్ భాష,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు దేవేంద్ర,సెల్ శాఖా దౌలా,షబ్బీర్,ఎఐవైఎఫ్ నాయకులు నందు,ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గ కార్యదర్శి వెంకట్ నాయక్,ఆర్గనైజింగ్ కార్యదర్శి వినోద్, ప్రజానాట్య మండలి మండల కార్యదర్శి పుల్లయ్య పాల్గొన్నారు.

చీకటీ జీవో ప్రజస్వామ్యానికి మాయని మచ్చ

విశాలాంధ్ర-రాయదుర్గం టౌన్ : రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చీకటి జీవోలతో అరాచక పాలన సాగిస్తున్నాడని మాజీ మంత్రి, టిడిపి పొలిట్ బ్యూరో టీవీ సభ్యులు కాలవ శ్రీనివాసులు విరుచుకుపడ్డారు. శనివారం ఉదయం ఆయన రాయదుర్గంలో తన నివాసం వద్ద టీడీపీ నాయకులతో కలిసి చీకటి జీ.ఓ.నెం:01 ప్రతులను భోగి మంటల్లో తగుల బెట్టారు.విలేకర్లతో మాట్లాడారు. సహజంగా భోగి పండుగ రోజున పనికిరాని వస్తువులను మంటల్లో తగలబెట్టడం పరిపాటి అన్నారు. ప్రతిపక్ష పార్టీల సభలు, సమావేశాలు, ర్యాలీలు జరగకుండా జగన్ తెచ్చిన 1 ప్రజాస్వామ్యానికి మాయని మచ్చగా నిలుస్తోందన్నారు.పట్టణ అధ్యక్షుడు పసుపులేటి నాగరాజు,మండల కన్వీనర్లు హనుమంత రెడ్డి, కురుబ హనుమంతు, జిల్లా అధికార ప్రతినిధి పోరాళ్ల పురుషోత్తం,రాష్ట్ర మహిళ కార్యనిర్వాహక కార్యదర్శి సంపత్ కుమారి, జిల్లా వాణిజ్య సెల్ అధ్యక్షుడు గాజుల వెంకటేశులు, నియోజకవర్గ మైనార్టీ అధ్యక్షుడు కడ్డిపూడి మహాబూబ్ బాషా, మాజీ మార్కెట్ యార్డ్ వైస్ బంగి శంకర్, కాదలూరు మోహన్ రెడ్డి, కేపి దొడ్డి నాగరాజు,ప్రధాన కార్యదర్శి ఇనాయత్, జిల్లా బిసి సెల్ అధికార ప్రతినిధి సురేంద్ర, ఎంపీటీసీలు గంగాధర్, మొండి మల్లికార్జున, ఎస్సి సెల్ నాయకులు చిన్ని కృష్ణ, మల్లి, సర్పంచ్ నాగరాజు, దానవేంద్ర, కెడిమి తిప్పేస్వామి,పైతోట అంజి, బుదూరు తిప్పేస్వామి, యువత అగ్రహారం కిరణ్, బట్టి తిప్పేస్వామి, దాసరి సత్తి, భజంత్రీ కృష్ణ, ఐటీడీపీ రవి చంద్ర పాల్గొన్నారు.

విశాలాంధ్ర-కళ్యాణదుర్గం : రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల అమలులోకి తెచ్చిన జీవో నెంబర్ 1 ప్రతులను సంక్రాంతి పండుగ సందర్భంగా టీడీపీ నాయకులు శనివారం భోగిమంటల్లో దహనం చేశారు. మాజీ ఎమ్మెల్యే, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఉన్నం హనుమంతరాయ చౌదరి ఆధ్వర్యంలో స్థానిక టిడిపి కార్యాలయంలో జీఓ ప్రతులను దహనం చేయగా, కంబదూరులో టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రామ్మోహన్ చౌదరి ఆధ్వర్యంలో ప్రతులు భోగిమంటల్లో వేసి నిరసన వ్యక్తం చేశారు.మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ మల్లికార్జున, పాపం పల్లి రామాంజనేయులు, ఆర్డి శివశంకర్, డీకే రామాంజనేయులు, మారుతి చౌదరి, ఉదయ్ భాస్కర్ చౌదరి, కంబదూరు మండల కన్వీనర్ శివన్న, కళ్యాణదుర్గం మండల కన్వీనర్ గోళ్ళ వెంకటేసులు, అమిలి నేని లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

పోరుబాట పోస్టర్లు ఆవిష్కరణ

విశాలాంధ్ర-గుంతకల్లు : సిపిఐ పోరబాటు ఫిబ్రవరి 22న మహాధర్నా విజయవాడలో జయప్రదం చేయాలని సిపిఐ నియోజ వర్గంకార్యదర్శి వీరభద్రస్వామి పిలుపునిచ్చారు.శనివారం సిపిఐ కార్యాలయంలో సిపిఐ పోరుబాట పోస్టర్లను సిపిఐ నాయకులు విడుదల చేశారు.

ఈ కార్యక్ర మాన్ని సిపిఐ పట్టణ కార్యదర్శి గోపీనాథ్ అధ్యక్షతన వహించారు ముఖ్య అతిథులు సిపిఐ నియోజవర్గం కార్యదర్శి వీరభద్రస్వామి, సిపిఐ నియోజ వర్గం సహాయ కార్యదర్శి బి.మహేష్ పాల్గొన్నారు. వీరభద్రస్వామి మాట్లా డుతూ జగనన్న ఇళ్ల నిర్మాణానికి 5లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాం డ్ చేశారు. టిడ్కో ఇళ్లను లబ్ధిదారులకు తక్షణం స్వాధీనం చేయా లని, పట్టణాలలో రెండు సెంట్లు, గ్రామాలలో మూడు సెంట్లు స్థలం కేటాయిం చాలని డిమాండ్ చేశారు.బాధితుల పక్షాన జరిగే పోరాటాలలో ఈనెల 17 నుండి 30 వరకు సంతకాల సేకరణ,జనవరి 30న రౌండ్ టేబుల్ సమావేశం, ఫిబ్రవరి 6న కలెక్టరేట్ వద్ద ధర్నాలు, ఫిబ్రవరి 22న విజయ వాడలో మహాధర్నా కార్యక్రమానికి లబ్ధిదారులందరూ వేలాది మంది కదిలి వచ్చి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.మండల కార్యదర్శి రాము రాయల్ ,పట్టణ సహాయ కార్యదర్శి ఎస్ఎండి గౌస్, ఏఐటియుసి జిల్లా సహాయ కార్యదర్శి ఈశ్వరయ్య,ఏఐటియుసి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సురేష్,జిల్లా సమితి సభ్యులు పీసీ కుల్లాయప్ప, మహిళా సమాఖ్యా నియోజికవర్గం కార్యదర్శి రామాంజనమ్మ,మురళి ,రైతు సం ఘం నాయకులు ఉమ్మర్ భాష,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్య క్షులు దేవేంద్ర,సెల్ శాఖా దౌలా,షబ్బీర్,ఎఐవైఎఫ్ నాయకులు నందు, ఏఐఎస్ఎఫ్‌నియోజకవర్గ కార్యదర్శి వెంకట్‌నాయక్,ఆర్గనైజింగ్ కార్యదర్శి వినోద్, ప్రజానాట్యమండలి మండల కార్యదర్శి పుల్లయ్య పాల్గొన్నారు.

విశాలాంధ్ర-విడపనకల్లు : జగనన్న ఇళ్ళ నిర్మాణాలకు 5 లక్షల రూపాయలు ఇస్తూ కాలనీల్లో మౌళిక సదుపాయాలు కల్పించాలని, టిడ్కో ఇళ్ళను లబ్ధిదారులకు తక్షణమే స్వాధీనం చెయ్యాలని సీపీఐ ఆధ్వర్యంలో జరగబోయే పోరుబాటకు సంబంధించిన పోస్టర్లు, సిపిఐ నాయకులు స్థానిక హమాలీ కార్యాల యంలో శనివారం ఆవిష్కరించారు. ఏఐటీయూసీ నియోజకవర్గ ప్రధానకార్యదర్శి ఈ. చన్న రాయుడు, మండల కార్యదర్శి రమేష్‌లు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో పేద ప్రజల ఇళ్ళ నివేశస్థలాలు, నిర్మాణాలపట్ల సీఎం జగన్ నిర్లక్ష్య వైఖరిని వ్యతిరేకిస్తూ రాష్ట్ర వ్యాప్తంగాసీపీఐ వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో వైసీపీ ప్రభుత్వం పై పోరుబాట కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు.రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బి. నాగరాజు, వన్నూరు స్వామి, వీరాంజనేయ, రాజ శేఖర్, పెద్దన్న, చిన్న రాయుడు, వేంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర - కూడేరు : మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో శనివారం సిబిఐ ఆధ్వర్యంలో సిపిఐ పొరబాట పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా సిపిఐ తాలూకా కార్యదర్శి జె. మల్లికార్జున, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బి.గోపాల్ మాట్లాడుతూ జగనన్న ఇళ్ల నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు ఇస్తూ కాలనీలో మౌలిక సదుపాయాలు కల్పించాలని, టెట్ కో ఇళ్లను లబ్ధిదారులకు వెంటనే ఇవ్వాలని తదితర సమస్యలపై ఈనెల 17 నుంచి ఫిబ్రవరి 22 వరకు జరుగు కార్యక్రమాలను విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ తాలూకా సహకార దర్శి మనోహర్, సీనియర్ నాయకులు శ్రీరాములు, రమణప్ప, రమణ, సహాయ కార్యదర్శులు నబీ, నాయకులు వెంకటేష్, కాసింపీరా, ధనరాజ్ తదితరులు పాల్గొన్నారు.

సంక్రాంతి శుభాకాంక్షలు
అనంతపురం, తాడిపత్రి డివిజన్
విద్యుత్ అధికారులకు, శ్రేయోభిలాషులకు, సంక్రాంతి శుభాకాంక్షలు
జె. ఉదయభాస్కర్
AE/D1/TDP
డి. వీరాంజనేయరెడ్డి
AE/D2/TDP
సుదర్శన్ రెడ్డి
ఏ.ఈ తాడిపత్రి రూరల్,
అనంతపురం జిల్లా
వి. నరసింహులు
ఏ.ఈ పెద్దపప్పూరు (మం)
అనంతపురం జిల్లా

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, ఆదివారం 15, జనవరి 2023

పేద కుటుంబాలకు ఆర్థిక సాయం

విశాలాంధ్ర - చెన్నెకొత్తపల్లి : రాప్తాడు నియోజకవర్గం చెన్నెకొత్తపల్లి మండలం న్యామద్దల గ్రామ పంచాయతీలో ఆర్థికంగా వెనుకబడిన 14 కుటుంబాలకు శనివారం రూ. 4,20,000లను రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి ఆర్థిక సహాయం అందజేశారు. ఇటీవల రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికి వెళ్లి తమ ప్రభుత్వం అందజేసిన సంక్షేమ పథకాలను గురించి తద్వారా ఏ మేరకు లబ్ధి పొందారు అన్న విషయాలను వారికి వివరించారు. ఈ సందర్భంగా పంచాయతీలో 14 మంది కుటుంబాలు ఆర్థికంగా చితికిపోయి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆ కుటుంబాల వారికి ఎలాగైనా ఆర్థిక సాయం అందజేసి ఆదుకోవాలని ఉపసర్పంచ్ వైసీపీ నాయకుడు రామకృష్ణారెడ్డి ఎమ్మెల్యే కు విజ్ఞప్తి చేశారు. దీంతో ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి స్పందించి సంక్రాంతి పండుగ పురస్కరించుకుని ఆ కుటుంబాల వారికి నాలుగు లక్షల 20వేల రూపాయలను రామకృష్ణారెడ్డికి అందజేసి పేద కుటుంబాలకు పంపిణీ చేయాలని ఆదేశించారు. దీంతో శనివారం రామకృష్ణారెడ్డి మరియు వైసీపీ నాయకులు వారి ఇళ్లకు వెళ్లి నగదును అందజేశారు. ఈ సందర్భంగా పేద కుటుంబాల వారు మాట్లాడుతూ పండుగ దినాన తమకు ఆర్థిక సాయం అందించి ఈ దేవుడికంగా తమ కుటుంబాలను ఆనందం నింపిన ప్రకాష్ రెడ్డికి తాము రుణపడి ఉంటామని కృతజ్ఞతలు తెలిపారు. పండుగ పూట నిజమైన సంక్రాంతిని మా కుటుంబాలలో నింపిన ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డికి జీవితాంతం ఋణపడి ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైస్సార్సీపీ నాయకులు న్యామద్దల రామకృష్ణ రెడ్డి, వైస్సార్సీపీ కార్యకర్తలు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో అరాచక పాలన

విశాలాంధ్ర - ధర్మవరంటౌన్ : రాష్ట్రంలో అరాచక పాలన కొనసాగుతోందని, ముఖ్యమంత్రి పిచ్చి తుగ్లక్లా వ్యవహరించడం దారుణమని టిడిపి నాయకులు కమతం కాటమయ్య, ఫణి కుమార్, పురుషోత్తం గౌడ్‌లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా శనివారం గాంధీ విగ్రహం వద్ద భోగి మంటలను వేస్తుంటే పోలీసులు అడ్డుకోవడం జరిగింది. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ సాంప్రదాయ పద్ధతిలో తాము భోగిమంటలను వేసుకున్నామని, తదుపరి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసన తెలియజేస్తూ ఇటీవల ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెంబర్ వన్ ప్రజలను భోగిమంటలో దహనం చేయడం తప్పా? అని వారు ప్రశ్నించారు. ప్రజాస్వామ్యాన్ని కాలరాస్తూ ప్రతిపక్షాల గొంతు నొక్కిందుకే ఈ జీవోను తేవడం జరిగిందన్నారు. అనంతరం వన్ టౌన్ సిఐ సుబ్రహ్మణ్యం అడ్డుకొనడానికి ప్రయత్నించగా టిడిపి నాయకులకు పోలీసులకు మధ్య వాగ్వి వాదం చోటుచేసుకుంది. ఈ సందర్భంగా "సైకో పోవాలి- సైకిల్ రావాలి.. మూడు రాజధానులు వద్దు" అంటూ హెూరున నినాదాలు చేశారు. భోగి మంటల్లో ప్రభుత్వ జీవోలను దగ్ధం చేయరాదని సిఐ తెలపగా, టిడిపి నాయకులు భీష్మించి కూర్చున్నారు. దీంతో అక్కడ ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. తదుపరి టిడిపి నాయకులు వీరి తిరిగి వెళ్లారు. ఈ కార్యక్రమంలో చింతపులుసు పెద్దన్న, భీమనేని ప్రసాద్ నాయుడు, అంబటి సనత్, పరిసే సుధాకర్, పల్లపు రవీంద్ర, కొత్తపేట ఆది, సీన, చీమల రామాంజి, గద్దం సూరి, ఇర్షాద్, తోట వాసుదేవ్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్‌ఎంపీలపై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర - చిలమత్తూరు : మండలంలో ఆర్‌ఎంపీ డాక్టర్లు పుట్టగొడుగుల్లా పుటుకొస్తూ విరివిగా క్లినిక్‌లు ఏర్పాటు చేసుకొని ప్రజల ప్రాణాలతో చలగాటమాడుతున్నారని అటువంటి వారిపై చర్యలు తీసుకోవాలని సిపిఐ నాయకులు గోవింద్ రెడ్డి, వినోద్ కుమార్, చలపతి, శనివారం కొడికొండ చెక్ పోస్ట్ నందు నిరసన తెలుపుతూ డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో వారు మాట్లాడుతూ ఆర్‌ఎంపీలు ఇదే అదునుగా పలు రకాల జబ్బులకు చికిత్సలు చేస్తూ జేబులు నింపు కుంటున్నారని విమర్శించారు. ఏ జబ్బు వచ్చినా ఓకే మందు, ఓకే సూది అంటూ రోగుల వద్ద వేల రూపాయలు గుంజుతున్నారు. అయితే ఎక్కువ డోస్ ఇస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. ఆర్ ఎంపీలు ప్రథమ చికిత్స చేసి ఇతర హాస్పిటల్ కి రెఫర్ చేయాలని, నిబంధన ఉన్నప్పటికీ సెలూన్ బాటిల్ ఎక్కిస్తూ ప్రజలను దీర్ఘకాలిక వ్యాధుల బారిన పడే విధంగా చేస్తున్నారు, కావున వెంటనే ప్రభుత్వ వైద్య శాఖ అప్రమత్తమై మండల వ్యాప్తంగా ఆర్‌ఎంపీ లపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గతంలో పలుసార్లు ఆర్‌ఎంపీలపై, ప్రభుత్వ డాక్టర్లు విరుచుకుపడినను, బూడిదలో పోసిన పన్నీర్ అయిందని, విరుచుకుపడ్డారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి బాలచంద్ర, నాయకులు శంకర్, పురుషోత్తం, వెంకటేష్, గణేష్ పాల్గొన్నారు.

మానవత్వం చాటుకున్న ఎమ్మెల్యే

విశాలాంధ్ర - చెన్నెకొత్తపల్లి : గార్లదిన్నె మండలం రామదాసుపేట సమీపంలో జాతీయ రహదారిపై శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో బాధితులకు రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి సహాయ సహకారాలు అందించారు. శనివారం మధ్యాహ్నం రామదాసుపేట సమీపంలో బొలెరో వాహనం అదుపు తప్పి ప్రమాదానికి గురైంది. ఐదు మంది గాయాల పాలయ్యారు. అదే సమయంలో హైదరాబాదు నుండి వస్తున్న రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి ప్రమాదాన్ని గమనించి తన వాహనాన్ని ఆపారు. వైద్యులకు ఎమ్మెల్యే స్వయంగా సమాచారం అందించి 108 వాహనంలోకి ఎక్కించారు. బాధితుల ను అనంతపురం ఆసుపత్రికి త ర లి ం చా ర ు.

జ్యోతుల కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్ : మకర సంక్రాంతి రోజు తర్వాత ఈనెల 16వ తేదీ సోమవారం రాత్రి తోగట వీర క్షత్రియ కుల బాంధవులు కలిసి వారి వీధిలో చౌడేశ్వరీ దేవి జ్యోతుల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మాజీ మున్సిపల్ చైర్మన్ గద్దం పార్థసారథి విలేకరులతో పేర్కొన్నారు. వారు మాట్లా డుతూ తొలుత పట్టణ ప్రజలకు నేసే కులాల వారందరికీ సంక్రాంతి శుభాకాం క్షలు తెలిపారు. పట్టణంలోని అనేక వీధుల గుండా వచ్చు చౌడేశ్వరి జ్యోతులను మేల తాళాలతో,భజనలతో, చౌడేశ్వరి దేవి పద్యములు పాడుతూ ఈనెల 17వ తేదీ మంగళ వారం ఉదయం ఏడు గంటలకు దుర్గమ్మ దేవి దేవాలయాలకు చేరుకోవాలని తెలిపారు. తదుపరి దుర్గమ్మ దేవికి పూజా కార్యక్రమాలు జరిపి జ్యోతులకు పూజలు జరిపి చౌడేశ్వరి దేవి కృపకుపాత్రులు కావాలని తెలిపారు.

కోడిపందాలు నిషేధం

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్ : సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని పట్టణంలో ఎక్కడా కూడా జూదాలు కోడిపందాలు ఆడడానికి వీలులేదని వన్టౌన్ సీఐ సుబ్రహ్మణ్యం శనివారం తెలిపారు.వారు మాట్లాడుతూ డివిజన్ వ్యాప్తంగా 30యాక్ట్ అమలులో ఉందని దానికి విరుద్ధంగా ఎవరు ప్రవర్తించిన, చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. కోడి పందెం జూదాలు ఎక్కడైనా నిర్వహిస్తున్నట్లు తెలిస్తే పోలీస్ స్టేషన్ కి సమాచారం ఇవ్వాలని లేదా డైల్ 100కి ఫోన్ చేసి తెలపాలని ప్రజలకు తెలిపారు. చట్ట వ్యతిరేక పనులు చేయడం నేరమన్నారు.

సైకో పోవాలి... సైకిల్ రావాలి

విశాలాంధ్ర-గోరంట్ల : తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయం జిల్లా టిడిపి అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే, పెనుకొండ అసెంబ్లీ ఇన్చార్జి బికే. పార్థసారథి ఆదేశాల మేరకు వైసీపీ ప్రజా వ్యతిరేక జీవోలు, ప్రజా కంఠక జీవోలను భోగి మంటల్లో పడవేసి రాష్ట్ర ప్రజలకు రానున్న రోజుల్లో మంచే జరగాలని కోరుతూ గోరంట్ల టిడిపి ఆధ్వర్యంలో భోగి మంటలు నిర్వహించారు. మండల కన్వీనర్ సోమశేఖర్, పార్లమెంట్ కార్యదర్శి కొత్తపల్లి దేవా నరసింహులు, జిల్లా కార్య దర్శి వేణుగోపాల్ రాయల్, మండల కార్యదర్శి ఆశ్వర్థరెడ్డి, బీసీ సెల్ గిరిధర్ గౌడ్,అజ్మతుల్ల,బెల్లాల చెరువు చంద్ర,నీలకంఠ రెడ్డి,ఉమర్ ఖాన్,జయరామ్, గిరిధర్, రామ్మోహన్, ఉమాశంకర్, హరి, శ్రీనివాసులు, సోమశేఖర్, అమ నుల్లా, రవి కుమార్ పాల్గొన్నార్ను

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

విశాలాంధ్ర-కొత్తచెరువు : మండల పరిధిలోని మైలే పల్లె గ్రామ బిఈడి కళాశాల వద్ద శుక్రవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందగా మరొకరికి తీవ్ర గాయాలయ్యాయి. పోలీసులు తెలిపిన మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. చెన్నై కొత్తపల్లి మండలం గంగినేపల్లి గ్రామానికి చెందిన నాగార్జున(23) వినోద్ కొత్త చెరువులో సినిమా చూడడానికి వచ్చి తిరిగి రాత్రి పది గంటల సమయంలో స్వగ్రామానికి మోటార్ సైకిల్లో వెళుతుండగా గుర్తుతెలియని వాహనం ఢీకొనింది. వారికి తీవ్ర గాయాలు కావడంతో వారిని 108లో పుట్టపర్తి సూపర్ హాస్పిటలకు తరలించగా చికిత్స పొందుతూ నాగార్జున మృతి చెందాడు. వినోదు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. వీటి పైన కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై లింగన్న తెలిపారు.

హాకీ పోటీల్లో సత్యసాయి జిల్లా విజయం

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్ : హాకీ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో నంద్యా లలో జరుగుతున్న 13వ రాష్ట్రస్థాయి జూనియర్ బాలుర హాకీ పోటీలలో శనివారం జరిగిన శ్రీ సత్యసాయి జిల్లా జట్టు విజయం సాధించిందని ఏపీ ఉపాధ్యక్షులు సూర్యప్రకాష్ తెలిపారు. ఈ సందర్భంగా శనివారం వారు విలేకరులతో మాట్లాడుతూ ఎన్టీఆర్ జిల్లా జట్టుపై 6-0 స్కోర్‌తో విజయం సాధించిందని తెలిపారు. హాకీ లీగ్ మ్యాచ్లో విజయం సాధించిన జిల్లా జట్టును సూర్య ప్రకాష్ తోపాటు హాకీ కోచ్, సీనియర్ క్రీడాకారులు అభినందన శుభాకాంక్షలు హర్షం వ్యక్తం చేశారు.

హక్కులను కాలరాసే జీవోను రద్దు చేయాలి

విశాలాంధ్ర - ధర్మవరంటౌన్ : సీపీఐ రాష్ట్ర సమితి పిలుపు మేరకు ప్రజాస్వామిక హక్కులను కాలరాసే ప్రభుత్వ జీవో1 ప్రతులను శనివారం సిపిఐ నాయ కులు భోగిమంటల్లో దగ్ధం చేసి నిరసన వ్యక్తం చేశారు. ఏపీ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జింకా చలపతి నియోజకవర్గ కార్యదర్శి మధు మాట్లాడుతూ పార్లమెంటు చేసిన చట్టాలను సమీక్షించే అధికారం సుప్రీం కోర్టుకు లేదంటూ రాజ్యసభ చైర్మన్ జగదీప్ దన్కర్ చెప్పడం తగదన్నారు. ఆంధ్రప్రదేశ్లో ప్రజాస్వామ్య హక్కులను కాలరాసేలా రాష్ట్ర ప్రభుత్వం పాలన కొనసాగుతోందని వారు విమర్శించారు. గత సాంప్రదాయాలకు భిన్నంగా జగన్ ప్రభుత్వం జీవో నెంబర్ వన్ ను జారీ చేసి.. ప్రతిపక్షాలను, ప్రజాసంఘాల ప్రజాస్వామ్య హక్కులను కాలరాసేందుకు ప్రయత్నించిందని వారు ధ్వజ మెత్తారు. ప్రస్తుతం రాష్ట్రంలో శాంతి భద్రతలు కరువయ్యాయని తెలిపారు. చీకటి జీవోను హైకోర్టు సస్పెండ్ చేయడం శుభ పరిణామం అని తెలిపారు. భారత దేశానికి స్వతంత్రం వచ్చిన తర్వాత ఇటువంటి జీవోలను తేవడం దేశంలో ఆంధ్రప్రదేశ్లో మొదటిదని వారు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యలపై పోరాడుతున్న టువంటిపార్టీల ఉద్యమాలను, అణిచివేయడానికే, చీకటి జీవోను తీసుకు రావడం జరిగిందన్నారు. ప్రభుత్వానికి అభివృద్ధి ఆలోచన లేకపోవడం ప్రజల దురదృష్టకం మని, ఒక్క ఛాన్సు అని, ఆంధ్రప్రదేశ్‌ను అప్పులు పాలు చేసిన ఘనత ముఖ్య మంత్రి జగన్మోహన్‌రెడ్డికే దక్కిందన్నారు.పట్టణ కార్యదర్శి రవికుమార్ సహాయ కార్యదర్శి రమణ చేనేత సంఘం అధ్యక్ష కార్యదర్శులు వెంకట నారాయణ వెంకటస్వామి ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు సకల రాజాతోపాటు శ్రీనివాసులు,శంకర,రంగయ్య,భుజంగం,ఆది,చెన్నంపల్లిశ్రీనివాసులుపాల్గొన్నారు.

విశాలాంధ్ర - కదిరి : రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల తీసుక వచ్చిన చీకటి జీవో రద్దు చేయాలంటూ భోగిమంటలో దగ్ధం చేశారు.శనివారం వేమా రెడ్డి కూడలి వద్ద సీపీఐ నాయకులు,వ్యవసాయ, కార్మిక సంఘాల నాయకులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ జీఓ ప్రతులను భోగి మంటల్లో వేసి నిరసన వ్యక్తం చేశారు.జీఓ నెంబర్ ఒకటిని తీసుక వచ్చి నియంతలా వ్యవహరిస్తున్నారని,ప్రతి పక్షాలు,ప్రజా సంఘాల కించ పరిచే విధంగా వ్యవహరించడం పట్ల ఆవేదన వ్యక్తం చేశారు. జీవో నెంబర్లు వెంటనే రద్దు చేయకపోతే ఉద్యమాలను ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు కదిరప్ప, లియాకత్, భగత్ సింగ్ ఆటో యూనియన్ నాయకులు మధు నాయక్, రైతు సంఘం నాయకులు మధు,

వ్యవసాయ కార్మిక సంఘ నాయకులు లక్ష్మీ నాయక్ ఉపేంద్ర పాల్గొన్నారు.

విశాలాంధ్ర - పెనుకొండ : పెనుకొండ లోని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సవితమ్మ ఇంటి వద్ద జీఓ నెంబర్ వన్ కాపీ లను భోగిమంటలో దగ్ధం చేసి జీవో నెంబర్ వన్‌ను రద్దు చేయాలని, జీవో కాపీలను దగ్ధం చేస్తూ ఆమె ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిరంకుశత్వానికి పెట్టింది పేరుగా జీవో నెంబర్ వన్ తీసుకురావడం మంచిది కాదని, జగన్మోహన్ రెడ్డి సుదీర్ఘ పాదయాత్రలో రోడ్లమీద సమావేశాలు ఏర్పాటు చేయలేదా అన్ని,రోజులు రోడ్లమీద పాదయాత్ర చేసినప్పుడు తెలుగు దేశం పార్టీ అధికారంలో ఉండి కూడా అనేక రకాలుగా భద్రత కల్పిస్తూ పాద యాత్రకు ఎటువంటి ఆటంకం కలగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకున్న విషయాన్ని వైయస్ జగన్మోహన్ రెడ్డి మర్చిపోయారని, నారా లోకేష్ బాబు ఈ నెల 27వ తేదీ నుంచి పాదయాత్ర మొదలు పెట్టడానికి కావాలని, ఈ జీవోను తెరమీదకి తెచ్చారని, హైకోర్టు జీఓను సస్పెండ్ చేయడం శుభ పరిణామం కానీ రాష్ట్ర ప్రభుత్వమే ఈ జీవోను రద్దు పరచాలని డిమాండ్ చేశారు. ఆమెతోపాటుగా సవిత వెంకటేశ్వరరావు, త్రివేంద్ర, సుబ్రహ్మణ్యం ,బాబుల్ రెడ్డి, మరియు ఇతర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

విశాలాంధ్ర - తలుపుల : స్థానిక మేజర్ పంచాయతీలో సిపిఐ భారత కమ్యూనిస్టు పార్టీ నాయకులు మండల కార్యదర్శి ఈశ్వరయ్య ఆధ్వర్యంలో జీవో వన్ వెంటనే రద్దు చేయాలని స్థానిక ప్రధాన రహదారి నందు సంక్రాంతి పండుగ భోగిమంటల్లో జీవో వన్ పత్రాలను భోగిమంటల్లో దహనం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రజాస్వామ్యానికి వ్యతిరేకంగా ఉన్న జీవోను వెంటనే రద్దు చేయాలని, లేని పక్షంలో అఖిలపక్ష

పార్టీ అన్ని కలుపుకొని ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ జీవోను కోర్టు తప్పు పట్టిన ఈ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నియంతల ప్రవర్తిస్తున్నాడని, పద్ధతి మార్చుకోవాలని, లేకపోతే మీ ప్రభుత్వానికి మీ పార్టీకి పుట్టగతులు ఉండవని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి టిడిపి నాయకులు ఎద్దుల రాముడు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యులు ఎల్వి రమణ,అశోక్,మండల సహాయకార్యదర్శి సిద్దయ్య,రమేష్, హుస్సేన్ భాష తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

అంతర్ రాష్ట్ర దొంగల ముఠా అరెస్ట్

విశాలాంధ్ర - పెనుకొండ : పెనుకొండ పట్టణంలో శనివారం డి.ఎస్.పి హుస్సేన్ పీరా డిఎస్పి కార్యాలయం నందు పాత్రికేయుల సమావేశాన్ని ఏర్పాటు చేసి వివరాలను వెల్లడించారు. అంతర్రాష్ట్ర దొంగల ముఠా ను అరెస్ట్ చేసామని, వారి నుంచి 17 లక్షల రూపాయల విలువైన బంగారము, వెండి ఆభరణాలను స్వాధీన పరుచుకున్నామని, నిందితులైన వారిని రొద్దం మండలంలోని చెరుకూరు గ్రామ పొలిమర్లలో అదుపులోకి తీసుకొని విచారించగా విషయాలను వెల్లడించారు. నిందితులు బొమ్మలాట ఆంజనేయులు, జుంజు రాయినిపల్లి పావగడ తాలూకా నరేష్, జుంజురాయన పల్లి గ్రామానికి చెందిన వ్యక్తి అలాగే రాఘవయ్య, హరికేతనహల్లి పవగడ తాలూకా శేషగిరిరావు, కొమరలహల్లి పావగడ తాలూకా వీరంతా కర్ణాటక రాష్ట్రానికి చెందిన వారిని పై ఇద్దరూ తండ్రి కొడుకులని వీరు అనేక పోలీస్ స్టేషన్లో పరిధిలో వివిధ దొంగతనాలలో ప్రమేయం ఉన్నదని డిఎస్పి తెలిపారు. రొద్దం మండల పరిధిలోని దొడగట్ట, ఎస్సీ కాలనీ, కుర్లపల్లి, సానిపల్లి, ఆర్ కొట్టాల చెరుకూరు, కోగిరా గ్రామాలలో దొంగతనాలు చేసినట్లు అలాగే పరిగి మండల పోలీస్ స్టేషన్ పరిధిలో సేవా మందిరం పైడేటి వనంపల్లి గ్రామాలలో పెనుకొండ పట్టణంలో మూడు దొంగతనాలు మడకశిర పరిధిలోని రేకులకుంట మనురు, దిగువ తాండ, బచిలీపాలెం గ్రామాలలో దొంగతనాలు జరిగినట్లు గుర్తించమని, అలాగే గుడిబండ పోలీస్ స్టేషన్ పరిధిలో పలారం గ్రామంలోనూ కర్ణాటక రాష్ట్రంలోని హరిషికేర పోలీస్ స్టేషన్ పరిధిలోని విహెచ్ పాలెం వైఎస్ఎస్‌కోట పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్నలాపురి, భీమనకుంట గ్రామాలలో దొంగతనాలు చేసినట్లు వీరు ఎక్కువగా దేవాలయాలను ఇంటికి తాళాలు వేసిన అనంతరం ఇంట్లో లేని వారిని చూసుకొని దొంగతనాలకు పాల్పడే వారిని డిఎస్పి తెలిపారు. ప్రజలు

రాబోయే వేసవికాలం దృష్టిలో ఉంచుకొని తమ యొక్క విలువైన వస్తువులను జాగ్రత్తగా ఉంచుకోవాలని, లేదంటే పోలీసులకు సమాచారం ఇవ్వాలని, విలువైన వస్తువులను బ్యాంక్ లాకర్లో ఉంచుకోవడం చాలా మంచి పద్ధతి అని ఆయన తెలిపారు.ఈ కేసులకు సంబంధించి నిందితులను పట్టుకోవడంలో ప్రముఖ పాత్ర వహించినటువంటి సీఐ కరుణాకర్, ధర్మవరం ట్రాఫిక్ మరియు సిసిఎస్ ఇంచార్జ్ సిఐ వహీద్ భాషా, కియా ఎస్సై వెంకటరమణ, రొద్దం ఎస్సై నాగ స్వామి మరియు సిబ్బంది మారుతి ఆదినారాయణ నాగరాజు దస్తగిరి రామకృష్ణ పవన్ లను అభినందిస్తూ వారికి తగిన రివార్డులు ఇవ్వడానికి ఎస్పీ గారికి పంపామని వారందరినీ అభినందిస్తున్నారని డిఎస్పీ తెలిపారు. మడకశిర సీఐ సురేష్ బాబు, ఎస్ఐలు రమేష్ బాబు, నాగస్వామి, వెంకటరమణ, వహీద్ భాషా, నాగేంద్ర ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

జీవో ప్రతులు దగ్ధం

విశాలాంధ్ర-తలుపుల : స్థానిక మండల కేంద్రంలోని మూడు రోడ్ల కూలీలలో తెలుగు దేశం నాయకులు భోగి మంటలలో రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా విడుదల చేసిన జీవో 1 పత్రాలను దగ్ధం చేశారు. సైకో పోవాలి, సైకిల్ రావాలి అంటు నినాదాలు చేశారు.మండల కన్వీనర్ ముబారక్ మాట్లాడుతూ రాష్ట్రంలో రాక్షస ప్రభుత్వం రాజ్యం వేలుతోందని, వైకాపా ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలు ఇబ్బం దులకు గురి అవుతున్నారని, సంక్రాంతిరాష్ట్ర ప్రజలందరికీ సమస్యలు పోయి మంచి పరిపాలన అందించే నాయకుడు అధి కారం చేపట్టే విధంగా చూడాలని తెలిపారు. టీడీపి నాయకులు షేక్. అజం తుల్లా, రాజారెడ్డి, లగడి జయచంద్ర, దేరెంగులగంగ రాజు,గోల్డెన్ షాప్‌మహమ్మద్, నారాయణరెడ్డి,వాల్మీకిసంగం అధ్యక్షుడు నరసింహులు, పాల్గొన్నారు.

విశాలాంధ్ర - కొత్తచెరువు : ప్రభుత్వం ప్రతిపక్షాల గొంతు నొక్కడానికి జీవో నెంబర్ ఒకటిని తీసుకొచ్చిందని ప్రతులను టిడిపి నాయకులు భోగిమంటల్లో వేసి వాటిని దగ్ధం చేశారు. మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి ఆదేశాల మేరకు కొత్తచెరువు అమ్మ ఆలయం వద్ద టిడిపి నాయకులు వీటిని దగ్ధం చేసే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధికార ప్రతినిధి ఎస్ శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రతిపక్ష పార్టీలు ఉద్యమాలు చేయకుండా వైసిపి ప్రభుత్వం ఇలాంటి జీవోలను తీసుకువచ్చి ఉద్యమాలను అనగతొక్కడానికి ప్రయత్నిస్తున్నారు. ప్రభుత్వం తెచ్చిన జీవోను తక్షణమే రద్దు చేయాలని హైకోర్టు తెలపడం పట్ల వారు హర్ష వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పవన్, కన్వీనర్ వలిపి శ్రీనివాసులు, టిడిపి నాయకులు వెంకటేశ్వర్లు, పెద్దన్న, నల్ల మాడ శంకర్, వెంకటేశు, మాధవి, నాగమణి పాల్గొన్నారు.

ఘనంగా కల్యాణోత్సవం

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్ : పట్టణంలోనిలక్ష్మి చెన్నకేశవ స్వామి దేవాలయంలో ధనుర్మాస చివరి రోజు శనివారమున దేవాలయ చైర్మన్ దాశెట్టి సుబ్రహ్మణ్యం దంపతుల ప్రత్యేక పూజలను అర్చకులు నడుమ నిర్వహించారు. దాశెట్టి సుబ్రహ్మణ్యం ధనుర్మాస పూజ దాతగా వ్యవహరించిన అనంతరం ఇదే రోజు శనివారం ఆలయంలో గోదాదేవి కల్యాణోత్సవ వేడుకలను అంగరంగ వైభవంగా అర్చకులు మకరంద బాబు, భాను ప్రకాష్, కోనేరా చార్యులు, చక్రధర్ ల నడుమ వేదమంత్రాలు మంగళ వాయిద్యాల నడుమ అత్యంత వైభవంగా భక్తాదుల నడుమ నిర్వహించారు. ఈ కళ్యాణోత్సవానికి పట్టు వస్త్రాలను చైర్మన్ దంపతులు సమర్పించారు. అర్చకులు భోగి పండుగ యొక్క ప్రాధాన్యతను తెలియజేశారు.అర్చకులు దేవాలయ చైర్మన్ దాశెట్టి సుబ్ర హ్మణ్యం దంపతులను ఘనంగా శాలువా పూల మాలలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఈవో వెంకటేశులు, ఆలయ ఉపాధ్యక్షులు కుండా చౌడయ్య తో పాటు ఆలయ డైరెక్టర్లు, ఆలయ మేనేజర్ రామశాస్త్రి, సిబ్బంది మల్లికార్జున, హరి, కృష్ణ, వందలాదిమంది భక్తాదులు పాల్గొన్నారు.



ఎలాంటి భూ కబ్జాలకు పాల్పడలేదు

విశాలాంధ్ర - పెనుకొండ : నగర పంచాయతీలో శనివారం 16వ వార్డు కౌన్సిలర్ సుధాకర్ రెడ్డి,రాజశేఖర్‌రెడ్డి పాత్రికేయుల సమావేశాన్ని ఏర్పాటు చేసి వారు పట్టణంలోని మడకశిర రోడ్డు నామ రామయ్య కళ్యాణమండపం ఎదురుగా సర్వేనెంబర్ 681లో 0.15. 50 సెంట్లు స్థలాన్ని శివారెడ్డి, సుజాత, వైర్ సిరి, ఆది లక్ష్మమ్మ, మాధవి, భాగ్య మ్మల ద్వారా సంక్రమించిన ఆస్తిని భాగ్యమ్మ మరి యు వై ఆర్‌సిరి ద్వారా సుధాకర్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, అనే ముగ్గురము కొనుగోలు చేసాము. కోనాపురం వెళ్లే రహ దారిని పూర్వం నిర్మించారు. వాటి ని మా యొక్క అనుభవంలో ఉన్న ప్లానింగ్‌లో ఉన్న ప్రకారం మా స్థలంలోని కొత్త రోడ్డు నిర్మించి మా అను భవం ఉన్న స్థలాన్ని వదులుకొని ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా దారి నిర్మించామని కొంతమంది మాకు గిట్టని వారు దానిని రాజకీయం చేస్తున్నారని, అనవ సరమైనటువంటి పుకార్లు లేపుతున్నారని, కావున అన్ని ఆధారాలతో సహా పాత్రికే యులకు సమర్పించడం జరిగింది. వాటికి సంబంధించిన ప్రైవేట్ ప్రాపర్టీని మేము కొనుగోలు చేయడం నేరమా అని కొంత మంది మాకు గిట్టని వారు ఎలాంటి లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని, ఎటువంటి తగాదాలు లేనిరోడ్డు సౌకర్యం లేకుండా చేయ కుండా మాస్థలంలో బండిదారని ఉండగా మేము మాస్థలం నుంచి 30అడుగుల రోడ్డును నిర్మించమని, ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగ కుండా జాగ్రత్త లతో రోడ్డు నిర్మించామని, కావాలనే మా మీద బురద చల్లుతున్నారన్నారు.దానికి సంబంధి ంచిన అన్ని డాక్యుమెంట్లు కోర్టు అనుమతులు పత్రాల ను బహిర్గత పరిచారు.ఇప్పటికైనా కొంతమంది వ్యక్తులు దుష్ప్రచారం మానుకోవాలన్నారు.

ఘనంగా సంక్రాంతి భోగి వేడుకలు

విశాలాంధ్ర - కొత్తచెరువు : మండల వ్యాప్తంగా సంక్రాంతి భోగి వేడుకలను ఘనంగా నిర్వహించారు. శనివారం ఉదయం భోగిమంటలు వేసి భోగి పండుగను నిర్వహించారు. ఇళ్ల ముందర రంగురంగుల ముగ్గులు వేసి అందులో గొబ్బెమ్మలు పెట్టి అందులో నవధాన్యాలు వేసి ఈ పండుగను నిర్వహించారు. చిన్నా పెద్ద తేడా లేకుండా ఎంతో సందడిగా ఈ పండుగను జరుపుకున్నారు.పండుగ చేసుకోవడానికి ప్రజలు సిద్ధమయ్యారు.